# 18. కాకి తెలివి

## పాఠం



అనగనగా అడవిలోన

పెద్ద చెట్టు ఉన్నది

చెట్టుకింద పుట్టలోన

పాము ఒకటి ఉన్నది

చెట్టుమీద గూటిలోన

కాకి ఒకటి ఉన్నది

కాకి గుడ్లు పెట్టింది

పాము మింగివేసింది

కాకి ఎత్తు వేసింది

రాణి గొలుసు తెచ్చింది

రాజభటులు చూడగా

పుట్టలోన వేసింది

రాజభటులు వచ్చారు

పుట్ట తవ్వి తీశారు

పాము పారిపోయింది

కాకి సంతోషించింది.



© SCERT not to be republished

## వినండి - మాట్లాడండి

(అ) పాఠంలోని గేయాన్ని రాగంతో పాడండి. అభినయం చేయండి.

(ఆ) మీకు తెలిసిన పాముల పేర్లు చెప్పండి.

(ఇ ) కాకి తెలివి కథ విన్నారుకదా! ఈ కథను సొంతమాటల్లో చెప్పండి.

## చదవండి

(అ) కింది వాక్యాలను చదవండి. చిత్రం చూడండి. వాక్యాలకు చెందిన ఏ ఏ పదాలు చిత్రంలో ఉన్నాయో చెప్పండి.

పాము మింగివేసింది.

కాకి ఒకటి ఉంది.

చెట్టుమీద గూటిలో


కాకి గుడ్లు పెట్టింది.



© SCERT not to be published

(ఆ) ఏవి ఎక్కడ ఉంటాయో రాయండి.

1. కాకి ................................... లో ఉంటుంది.
2. ఆవు ................................... లో ఉంటుంది.
3. చేప ................................... లో ఉంటుంది.
4. సింహం ................................... లో ఉంటుంది.
5. ఎలుక ................................... లో ఉంటుంది.





ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

(ఇ) కింది వాక్యాలు చదవండి. క్రమంలో రాయండి.

| | |
|---|---|
| పొయ్యిమీద పెట్టాలి. | ఉదా: బియ్యం కడగాలి. |
| ఉడికిందో లేదో చూడాలి. | ................................ |
| వేడి వేడి అన్నం తినాలి. | ................................ |
| బియ్యం కడగాలి. | ................................ |
| ఉడికేటప్పుడు కలియబెట్టాలి. | ................................ |
| తగినన్ని నీళ్లు పోయాలి. | ................................ |
| ఉడికిన తరువాత దించాలి. | ................................ |



## రాయండి

(అ) పాఠం చదవండి. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. కాకి ఏమి ఆలోచించింది?

................................................................................................

................................................................................................

................................................................................................

2. పాము ఎందుకు పారిపోయింది?

................................................................................................

................................................................................................

................................................................................................

(ఆ) 'జంట' అంటే రెండు. ఇలా జంటలుగా ఉండే మరికొన్ని పదాలు రాయండి.

ఉదా: కళ్లు ....................... ....................... .......................

....................... ....................... .......................

© SCERT not to be republished

(ఇ) కింది బొమ్మ చూడండి. కొన్ని పదాలు రాయండి.



______________________ ______________________

______________________ ______________________

______________________ ______________________

______________________ ______________________

పై పదాలతో వాక్యాలు రాయండి.



.......................................................................

.......................................................................

.......................................................................

.......................................................................

.......................................................................

.......................................................................

.......................................................................

.......................................................................



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

(ఈ) కిందివాటిలో వేటికి ఏదంటే భయమో రాయండి.

పిల్లి, ఎలుక, కప్ప, పాము, దొంగ, ముంగిస

దొంగకు పోలీసు అంటే భయం
..................................................................

..................................................................

..................................................................


..................................................................

..................................................................

..................................................................



(ఉ) కింది బొమ్మలు చూడండి. కథ రాయండి.



ఒకరోజు కాకికి చాలా దాహం వేసింది. నీటికోసం వెతికింది. ఒకచోట ఒక ......................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

© SCERT not to be republished

# రైతు తెలివి

చదువు - ఆనందించు



అనగనగా ఒక రైతు. ఆ రైతుకు ఇరవై ఎకరాల పొలం ఉండేది. పొలంలో ఆ రైతు బాగా పనిచేసేవాడు. పంటలు బాగా పండించేవాడు. గౌరవంగా బతికేవాడు. ఆ రైతుకు ఐదుగురు కొడుకులు. వారు ఏ పనీ చేసేవారు కాదు.

కొంతకాలానికి రైతు ముసలివాడయాడు. ఎలాగైనా కొడుకులచేత పొలంపని చేయించాలని అనుకొన్నాడు. నేను చాలా రోజులు బతకను, మీకోసం పొలంలో బంగారం దాచి ఉంచాను, నేను చనిపోయాక తీసుకోండి, గౌరవంగా బతకండి, అన్నాడు రైతు.

రైతుకొడుకులు సంబరపడిపోయారు. రైతు చనిపోయాక పొలానికి పోయి, పారలతో పొలం అంతా తవ్వారు. ఎంత తవ్వినా వాళ్లకు బంగారం దొరకలేదు. వాళ్లకు ఏం చేయాలో తోచలేదు. ఎలాగూ తవ్వాం కదా అని, తవ్విన పొలంలో విత్తనాలు వేశారు. బాగా పంట పండింది. తండ్రి చెప్పిన బంగారం పండిన ఈ పంటేనని తెలుసుకున్నారు.

ఆ రోజు నుండి బాగా పనిచేసి గౌరవంగా బతకసాగారు.



© SCERT not to be republished